ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI
సోమవారం, 09 డిసెంబర్ 2024



# భూతల్లికి మొక్కి...విరాళం ఇచ్చి..!

గుడి నిర్మాణ భూమి పూజలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

7 లో



# వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సంబరాలు..!

**రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం**

**నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం**

**మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్**



హాలియా,డిసెంబర్8(ప్రజా జ్యోతి) : ఏడాది కాలంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం చెంది వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు సంబరాలను జరుపుకుంటున్నారని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ విమర్శించారు.ఆదివారం హాలియా లోని నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడం చేతకాక బేశజాలకు పోయి ప్రతి రోజు మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు.ఏడాదికాలంగా ప్రస్తుత ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ఏ ఒక్కపని చేసిన దాఖలాలు లేవు.అభివృద్ధి శూన్యం అందుకు బహిరంగా చర్చకు సిద్ధమని నోముల భగత్ సవాల్ విసిరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏడాది కాలంలో రూ.150 కోట్ల రూపాయలు తీసుకొచ్చి నియోజకవర్గ పరిధిలో హదారులు,భవనాలు,వంతెనలు, అంతర్గత రహదారులు,డ్రైనేజీ కాలువల నిర్మాణం వంటి సదు- పాయాలు కల్పించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అని చెప్పారు. జానారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్,ఆసుపత్రి

మిగతా 4లో..



# ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

**పాల్గొన్న ప్రభుత్వ విప్, కుంభం, జిల్లా కలెక్టర్, డిసిపి, భువనగిరి మున్సిపల్ చైర్మన్**

యాదాద్రి భువనగిరి, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి) ప్రజాపాలన ప్రజా ఉత్సవాలలో భాగంగా భువనగిరి జిల్లాలో ప్రభుత్వం జూనియర్ కాలేజీ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య,స్థానిక శాసన సభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు,డి సి పి రాజేష్ చంద్ర,సంగీత నాటక అకాడమీ చైర్మన్ పర్సన్ అలేఖ్య పుంజల,జ్యోతి, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, గ్రంథాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సంగీత నాటక అకాడమీ అలేఖ్య పు%శీ%జల బృంద%శీ% మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు

మిగతా 2,3లో..





# కాంగ్రెస్ అంటేనే శనిగ్రహం

- వారి హయాంలోనే ఫ్లోరైడ్ మహామారి విజృభించింది
- కాంగ్రెస్ మాత విగ్రహాన్ని సెక్రటేరియట్ లో కాదు.. గాంధీభవన్ లో పెట్టుకోండి
- ముఖ్యమంత్రి సభ అభాసు పాలైంది
- వారు చేసింది ఏం లేదు.. అంతా కెసిఆర్ ముందు చూపుతో జరిగినవే
- కొత్త పనులకు శంకుస్థాపన చేసుకునే దమ్ము జిల్లా మంత్రులకు లేదు
- ఉమ్మడి జిల్లాలో దీర్ఘకాలిక సమస్యలన్నీ కెసిఆరే తీర్చారు
- జిల్లా మంత్రి మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడు
- నల్లగొండ సీఎం పర్యటనపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి ఫైర్
- కేసీఆర్ ప్రజల గుండెల్లో ఉన్నాడు..వారి మనసుల్లో గూడు కట్టుకున్నాడని వ్యాఖ్య

నల్లగొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: నల్లగొండ జిల్లా కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ అభాసుపాలైందని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ఎద్దేవా చేశారు. ప్రజాపాలన విజయోత్సవాల పేరిట పలు ప్రారంభోత్సవాలు కోసం నల్లగొండ వచ్చి చేసిన సభ ప్రసంగం హాస్యాస్పదమని వ్యా ఖ్యానించారు. ఆదివారం నల్లగొండ బిఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, నల్ల బోతు భాస్కర్ రావు, నోముల భగత్, జెడ్పి మాజీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మ న్ మందడి సైదిరెడ్డిలతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అట్టహాసంగా నల్లగొండ పర్యటన కు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చివరికి కేసీఆర్ హయాంలో పూర్తి చేసిన పనులను ప్రారంభోత్సవాలు చేశారన్నారు. జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు ఒక్కటంటే ఒక్క రూపాయితో చేపట్టిన

మిగతా 4లో..



# ఘనంగా ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలు

మొదటిపేజీ తరువాయి..

సౌకర్యం, గృహ లక్ష్మి, రుణ మాఫీ, వంటి వాటి పై నాటక ప్రదర్శన చేసారు.

**జిల్లా అభివృద్ధి పథకాల నివేదిక ప్రజా పాలన:**

ప్రజల చెంతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్ళి ప్రభుత్వ%శీ% ప్రకటించిన అభయహస్తము ఆరు గ్యారంటీల పథకాలకు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంబించడం జరిగింది. ఈ కార్యక్రమం మన జిల్లాలో ప్రతి గ్రామ పంచాయితీలలో మరియు మునిసిపాలిటిలలో 28-12-2023 నుండి 06-01-2024 వరకు గ్రామ సభలు నిర్వహించి, ప్రభుత్వ హామీ లైన ఆరు గ్యారంటిలకు సంబంచించిన మొత్తం 2 లక్షల 68 వేల 790 దరఖాస్తులు స్వీకరించి కంప్యూటరీకరణ చేయనైనది. జిల్లాలోప్రజా పాలన సేవా కేంద్రాలు 17 మండల పరిషత్ కార్యాలయలలో ఒకొక్కటి చొప్పున 17, 6 మున్సిపాలిటీలు కార్యాలయలలో 8 కేంద్రాలు మరియు సమీకృత జిల్లా కార్యాలయల సముదాయములో ఒకటి మొత్తం 26 ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజా పాలన సేవా కేంద్రాలకు వచ్చిన 26 వేల 191 దరఖాస్తుల వివరాలను సరి చేయనైనది.



**మహాలక్ష్మి పథకం:**

జిల్లాలో 9నడిసెంబర్ 2023 నుండి ఇప్పటివరకు %=ుజ% బస్సులలో 68 లక్షల 80 వేల 206 మహిళా ప్రయాణికులకు 34 కోట్ల 89 లక్షల రూపాయలతో ఉచిత ప్రయాణం కల్పించనైనది.

మహా లక్ష్మి పథకం ద్వారా మహిళా సాధికరత మరియు పోగరహిత వంట మాధ్యమాన్ని (ఎల్ పి జి ) తక్కువ ధరకు అందించాలని ఉద్దేశ్యంతో 500 రూపాయలకు ఎల్ పి జి సబ్సిడీ సిలిండర్ ఇవ్వాలని సంకల్పించి, అందులో భాగంగా మన జిల్లాలో 1 లక్ష 23 వెల 753 మంది మహా లక్ష్మి పథకం క్రింద అర్హులుగా గుర్తించి 4 లక్షల 09 వేల 303 సిలిండర్ల ను అందచేసి 12 కోట్ల 60 లక్ష రూపాయలను వారి ఖాతాలలో సబ్సిడీ మొత్తమును జమ చేయడం జరిగింది.

**గృహజ్యోతి పథకం:**

గృహజ్యోతి పథకంలో భాగంగా ఇప్పటివరకు 37 కోట్ల 79 లక్షల 15 వేల రూపాయల విలువ గల విద్యుత్ ను 1 లక్ష 43 వేల 641 మంది వినియోగదారులకు మార్చ్ 2024 నుండి జీరో బిల్ ఇవ్వడం జరుగుచున్నది.

**రైతు ఋణ మాఫీ:**

రైతుల సంక్షేమమే ప్రధాన కర్తవ్యంగా రాష్ట్ర ప్రభుత్వం భావించి, పంట ఋణ మాఫీ 2024 ప్రకారం మన జిల్లాలో పంట ఋణలు తీసుకున్న 68 వేల 584 మంది రైతులకు 553 కోట్ల 82 లక్షల రూపాయలు ఋణ మాఫీ చేయడం జరిగింది.

**రైతు భరోసా:**

మన జిల్లాలో నియోజకవర్గ%శీ%లో "రైతు భరోసా పథక%శీ%" క్రింద యాసంగి సిజన్ 2023-24 సంవత్సరం లో 2 లక్షల 48 వేల 536 మంది రైతులకు 293 కోట్ల 68 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగినది.

**చేయూత:**

జిల్లాలో వృద్ధాప్య, వితంతు, వికలంగుల, కల్లుగీత, చేనేత, ఒంటరి మహిళలు మరియు బీడి కార్మికులు మొత్తం 1 లక్షా 01 వేయి 340 మంది లబ్దిదారులకు నెలకు 25 కోట్ల 21 లక్షల రూపాయల పెన్షన్ ను పంపిణి చేయడము జరుగుచున్నది.

ఈ ఆర్ధిక సంవత్సర%శీ%లో సదరం క్యాంపులను నిర్వహించి, అర్హులైన 680 మంది దివ్యాంగులకు సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది.

**యువ వికాసం:**

మన ప్రభుత్వం కొలువుతీరిన మొదటి సంవత్సరములోనే మన జిల్లాలో 248 టీచర్ ఉద్యోగాలను, 142 గ్రూప్-4 ఉద్యోగాలను మరియు 108 గురుకుల అధ్యాపకులను భర్తీ చేయడం జరిగింది.

**రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము 9వ డిసెంబర్ 2023 తేదిన బీ.పి.ఎల్ కుటుంబాలకు మెరుగైన కార్పొరేట్ ఆరోగ్య బీమా సహాయాన్ని "రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం" ద్వారా 5 లక్షల నుండి 10 లక్షల రూపాయల వరకు పంచడం జరిగింది. ఈ పథకం లో 1 వేయి 672 వైద్య సేవలు లబించును.

**స్వచ్ఛదన%శీ%-పచ్చదనం:**

స్వచ్ఛదన%శీ%-పచ్చదనం కార్యక్రమము తేది 05 ఆగష్టు 2024 నుండి తేది 09 ఆగష్టు 2024 వరకు నిర్వహించడం జరిగింది. జిల్లాలో అన్ని గ్రామపంచయితీలు మరియు మున్సిపాలిటీలలో మొక్కల పంపిణి రోడ్డుకు ఇరు వైపులా చెట్లు నాటడమైనది. ఖాళీ స్ధలాలను గుర్తించి మొక్కలను నాటి వనమహోత్సవం కార్యక్రమ%శీ%




నిర్వహించడం జరిగింది.

పారిశుద్ధ కార్యక్రమములో తడి చెత్త, పొడి చెత్త పై అవగాహన కల్పించడం, రోడ్లు శుభ్రపరుచుట, మురుగు కాలువలను శుభ్రపరుచుట, త్రాగునీటి వనరులను శుద్ధి చేయుట, ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన కల్పించడం జరిగింది మరియు ఆరోగ్యం గురించి, వీది కుక్కల బెడిద పై దృష్టి పెట్టడం మరియు ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వ స్థలాలను శుభ్రపరచడం జరిగింది.

**వ్యవసాయం:**

"రైతు బీమా పథకం ద్వారా మన జిల్లాలో గత సంవత్సరము నుండి మరణించిన 494 మంది రైతుల కుటుంబాలకు 247 కోట్ల రూపాయలు వారి నామిని ఖాతాలలో జమ చేయడం జరిగింది.

**ఉద్యానవనశాఖ:**

ఆయిల్ ఫామ్ కు ప్రభుత్వము పెద్ద ఎత్తున ప్రోహత్సకాలను అందిస్తున్నది. రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలు, ఎరువులు, డ్రిప్ ఇరిగేషన్ పై భారీగా సబ్సిడీ నిధులను కేటాయిస్తూన్నది. మన జిల్లాలో ఇప్పటివరకు 3 వేల 86 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగుచేయబడుచున్నది. ఇందుకుగాను 5 కోట్ల 51 లక్షల రూపాయలు సబ్సిడీ మంజూరి చేయనైనది.

**పౌర సరఫరాలు:**

2024-25 ఖరిఫ్ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 1 లక్ష 93 వేల 687 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని రైతుల నుండి ప్రభుత్వము వారు నిర్ణ%శీ%యిచిన మద్దతు ధర ప్రకారం కంటే ఎక్కువ 500 రూపాయల రైతులకు ఇవ్వడానికి నిర్ణయి%శీ%చారు.

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా):

జిల్లాలో (6) మున్సిపాలిటీల కుటుంబాలకు స్త్రీ నిధి పథకం ద్వారా 185 స్వయం సహాయక సంఘాలకు 6 కోట్ల 84 లక్షల రూపాయలు మంజూరి చేయడము జరిగింది.



మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయం, జిల్లా కలెక్టరేట్ యాదాద్రి భువనగిరి యందు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంబించడం జరిగింది.

**గ్రామీణ నీటి సరఫరా:**

జిల్లాలో 17 మండలాలలో 421 గ్రామపంచాయితీలు 727 గ్రామీణ ఆవాసాలు మరియు 6 మున్సిపాలిటీ లలో 1 లక్ష 83 వేల 847 ఇంటి నల్లాలకు గ్రామీణ నీటి సరఫరా పథక%శీ% ద్వారా రోజు త్రాగునీరు సరఫరా జరుగుచున్నది. ఆలేర్ మరియు భువనగిరి శాసనసభ నియోజకవర్గలలో 5 కోట్ల 20 లక్షల రూపాయలతో ఎస్ డి ఎఫ్ నిధుల నుండి మంజూరి కాబడి బోరు బావుల నిర్మాణము, బోరు మోటర్లు మరియు పైప్ లైన్ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నవి.

**పశుసంవర్ధకశాఖ:**

ఆలేర్ మరియు భువనగిరి నియోజకవర్గ పరిధిలో రెండు సంచార పశు వైద్య శాలలు 1962 టోల్ ఫ్రీ నెంబర్ తో నిరంతరంగా రైతులకు ఇంటి ముంగిట సేవలు అందిస్తున్నాయి.

1 లక్ష 68 వేల 216 గోజాతి, బర్రె జాతి పశువులకు ఉచిత గాలికుంటూ వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం తేది 15 మార్చ్ 2024 నుండి 15 ఏప్రిల్ 2024 వరకు చేపట్టడం జరిగింది.

**మత్స్యశాఖ:**

జిల్లానందు 161 పెద్ద చెరువులు 658 చిన్న చెరువులు మరియు మూసి నది పరివాహక ప్రాంతంలో 20 చెరువులు కలవు. జిల్లాలో 171 మత్స్య పారిశ్రామిక సంఘాల ద్వారా 11 వేల 624 మత్స్యకారులు ఉన్నారు.

సమీకృత మత్స్య అభివృద్ధి పథకము ద్వారా మత్స్యకారుల ఆర్ధిక అభివృద్ధికి 1 వేయి 854 మంది మత్స్యకారులకు ద్విచక్రవహన%శీ%తో చేపల అమ్మకం యూనిట్, 150 ప్లాస్టిక్ చేపల కిట్స్, 26 ఫోర్టేబుల్ చేపల అమ్మకం యూనిట్లు, 239 వలలు, 103 లగేజి ఆటోతో చేపల అమ్మకం యూనిట్లు మొదలగునవి 75 శాతం సబ్సిడీ తో ఇవ్వడం జరిగింది.

**గిరిజన సంక్షేమము :**

జిల్లాలో 8 గిరిజన వసతి గృహాలలో 694 మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్స్ క్రింద 2023-24 సంవత్సర%శీ%లో ఇప్పటివరకు 782 విద్యార్ధినీ విద్యార్థులకు 50 లక్షల 88 వేల రూపాయలు వారి బ్యాంక్ ఖాతాలలో జమ చేయడము జరిగినది. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి క్రింద ఇద్దరు గిరిజన విద్యార్థులకు 40 లక్షల రూపాయలు మంజూరీ చేయనైనది.

**వెనుకబడిన తరగతుల అభివృద్ధి:**

జిల్లాలో ప్రీ మెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ 20 వసతి గృహములలో 1 వేయి 44 మంది విద్యార్థులకు వసతి కల్పి%శీ%చుచున్నాము. 2024-25 సంవత్సర%శీ%లో వసతి గృహల నిర్వహణకు 25 లక్షల 69 వేల రూపాయల నిధులు ఖర్చు చేయడం జరిగినది.

కళాశాల విద్యార్థులకు ఉపకారవేతనము క్రింద 2023-24 సంవత్సర%శీ%లో 16 కోట్ల 61 లక్షల రూపాయలు నిధులు ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాగా 10 కోట్ల 78 లక్షల రూపాయలు 13 వేల 40 మంది విద్యార్థులకు నిధులు ఖర్చు చేయడం జరిగినది.

విదేశాలలో ఉన్నత విద్య చదువుకొనుటకు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మహాత్మ జ్యోతిభాపూలే బి.సి ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా 20 లక్షల రూపాయల అందచేయడం జరుగుతుంది.

ప్రభుత్వం రజకులు మరియు నాయి బ్రాహ్మణ కులమునకు చెందిన వారి యొక్క వృతి వ్యాపారపై ఆధారపడే వారికీ 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వబడుచున్నది.

**మైనారిటీల సంక్షేమం:**

జిల్లాలో మూడు మైనారిటీ గురుకుల పాఠశాలలలో 860 మంది విద్యార్థులకు విద్యాబోధన జరుగుచున్నది మరియు జిల్లాలో 3 మైనారిటీ గురుకుల జూనియర్ కళాశాలలో 240 విద్యార్థులకు విద్యాబోధన జరుగుచున్నది. క్రిస్మస్ పండుగ 2023 సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లాలోని క్రైస్తవ కుటుంబాలకు 2 వేల జతల దుస్తులు పంపిణి మరియు 4 లక్షల రూపాయలతో పేద క్రైస్తవ కుటుంబాలకు విందు ఏర్పాటు చేయడము జరిగినది.

**రోడ్లు మరియు భవనాలు:**

భువనగిరి %-% చిట్యాల పి డబ్ల్యూ డి రోడ్ నుండి కాటేపల్లి వయ సుంకిశాల, గొల్లగూడెం, పులిగిల్ల 0/0 %-% 15/0 సింగల్ రోడ్ గా మారుచుటకు 36 కోట్ల రూపాయలతో

## యువత వ్యాపారంలో ముందుకు సాగాలి

కోదాడ టౌన్, డిసెంబర్ 8 ( ప్రజా జ్యోతి):
యువత వ్యాపారంలో ముందుకు సాగాలి అని ప్రముఖ సీనియర్ వైద్యులు డా జాస్తి సుబ్బారావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కారింగుల అంజన్ గౌడ్ లు అన్నారు. ఆదివారం పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డు లో ప్రోప్రైటర్ చలిగంటి రంగారావు ఆధ్వర్యంలో





ఏర్పాటుచేసిన ఎస్ ఆర్ కార్ వాషింగ్ హెూమ్ కన్సల్టెన్సీ సర్వీస్ సెంటర్ ను ప్రారంభించి వారు మాట్లాడారు. యువత వ్యాపారంలో కూడా తమ సత్తాను చాటాలి అని అన్నారు. కష్టపడితే సాధించలేనిది ఏమీలేదని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, శ్రీరామ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా కాజ్ వే నిర్మాణ పనులు

నడిగూడెం ,డిసెంబర్ 8, ప్రజా జ్యోతి:
మండలంలోని వల్లాపురం గ్రామంలోని చెరువు అలుగు వద్ద గల



కాజ్ వే నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న కాజ్ వే శిథిలావస్థకు చేరి గుంతలు గుంతలు గా మారడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారి వాహనదారులు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. స్థానిక ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి గ్రామస్తులు సమస్యను తీసుకెళ్లగా వెంటనే నిధులు మంజూరు చేసి కాజ్ వే మరమ్మత్తు పనులు చేపట్టారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత

నాగారం డిసెంబర్ 8 ప్రజా జ్యోతి.
ఇటీవలే వర్ధమానుకోట గ్రామానికి చెందిన బుర్ర వెంకన్న మ- రణించగా వారి కుటుంబానికి 10వ తరగతి 1998 బ్యాచ్



స్నేహితులు వారి కుటుంబానికి 36,000 ఆర్థిక సహాయం అందజేసారు. ఈ కార్యక్రమంలో బండగొర్ల జనార్ధన్,మామిడి వెంకటేశ్వర్లు,కప్పల శంకర్,ఆకుల వెంకన్న,సిద్ధం వెంకన్న,వీరస్వామి,వడ్డే రవి,రవికుమార్,మధు తదితరులు పాల్గొన్నారు.

రెండవపేజీ తరువాయి..

నిధులు మంజూరు చేయబడినది.
ఆలేర్ నుండి బచ్చన్నపేట రోడ్ 5/4-6/8 కి.మి కొలనుపాక ఊరు పరిధిలో ఇంటర్మీడియట్ లైన్ రోడ్ను ఫోర్ లైన్ రోడ్ మరియు మైనర్ బ్రిడ్జి 6/4-6 కి.మి తో పాటు జైన్ మందిరం కు అప్రోచ్ రోడ్ కొరకు 15 కోట్ల రూపాయలతో నిధులు మంజూరై అగ్రిమెంట్లు చేయవలసి ఉన్నది.
జగదేవపూర్ పి డబ్ల్యు డి రోడ్ నుండి చీకటిమామిడి వయ మర్యాల, వడపర్తి 8.6 కి.మి సింగల్ రోడ్ ను డబుల్ రోడ్ గా మారుచుటకు 18 కోట్ల రూపాయలతో నిధులు మంజూరై పని మొదలైనది.

**పంచాయితీరాజ్ ఇంజనీరింగ్:**
పి ఎం జి ఎస్ వై -%×××% నిధులతో 6 పనులు 17 కోట్ల 31 లక్షల రూపాయల తో మంజూరై 5 పనులు పూర్తి అయి, ఒకటి పురోగతి లో కలదు.
2024-25 సంవత్సరములో సి ఆర్ ఆర్ నిధులతో 20 రోడ్ల నిర్మాణ పనులు మంజూరి కాబడినవి. ఇట్టి పనులు టెండర్ దశలో ఉన్నవి మరియు ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్ ద్వారా 423 రోడ్ల నిర్మాణ పనులు 2 వేల 894 కోట్ల రూపాయలతో మంజూరై 325 పనులు పూర్తి అయినవి 98 పనులు పురోగతి లో ఉన్నవి.

**విద్యా శాఖ:**
ప్రభుత్వం పాఠశాలలో మౌళిక సదుపాయాలు త్రాగునీటి వసతి, టాయిలెట్స్ నిర్వహణ మరియు పరిశుభ్రత కొరకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 558 పాఠశాలలో 1 వేయి 929 పనులకు గాను 23 కోట్ల 81 లక్షల రూపాయలు పరిపాలన అనుమతులు ఇవ్వడం జరుగుతుంది.
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 47 వేల 931 మంది విద్యార్థులకు రెండు జతల ఏకరూప దుస్తులు మరియు 3 లక్షల 13 వేల 442 పాఠ్యపుస్తకాలను పాఠశాల ప్రారంభం రోజునే పంపిణి చేయడం జరిగింది.

**ఇంటర్మీడియట్ విద్య:**
జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 11 సాంఘిక సంక్షేమ కళాశాలలు, 2 మైనారిటీ జూనియర్ కళాశాలలు, 7 కె జి బి వి, 7 ఆదర్శ కళాశాలలు మరియు 65 ప్రైవేటు కళాశాలలు ఉ న్నవి.
ఈ విద్యా సంవత్సరము ఒక ఎస్.టి గురుకుల కళాశాల ప్రారంభం అయినది. 2024 వార్షిక పరీక్షలలో 12 వేల 647 మంది విద్యార్థులకు గాను 7 వేల 256 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

**పరిశ్రమలు:**
టి ఎస్- ఐ పాస్ ద్వారా జనవరి 2024 నుండి ఇప్పటివరకు 99 కోట్ల 90 లక్షల రూపాయల పెట్టుబడితో 54 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేయడమైనది. ఈ పరిశ్రమ ద్వారా 806 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగింది
టి- ప్రైడ్ పథకం ద్వారా జనవరి 2024 నుండి ఇప్పటివరకు 51 మంది షెడ్యూల్డ్ కులముల, షెడ్యూల్డ్ తెగల మరియు దివ్యాంగులకు 1 కోటి 45 లక్షల రూపాయలు సబ్సిడీ మంజూరి చేయనైనది.
పి ఎం ఈ జి పి పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరములో 33 దరఖాస్తులకు 1 కోటి 28 లక్షల రూపాయలు బ్యాంకుల ద్వారా మంజూరి చేయడం జరిగింది.

**కార్మిక సంక్షేమం:**
భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి ద్వారా జిల్లాలో ప్రసూతి సహాయం క్రింద 116 కార్మికులకు 34 లక్షల 80 వేల రూపాయల, సహజ మరణము చెందిన 6 మంది కార్మిక కుటుంబాలకు 7 లక్షల 80 వేల రూపాయలు మరియు ప్రమాదవశాత్తు మరణి%శీ%చిన ఒక



కార్మిక కుటుంబానికి 6 లక్షల 30 వేల రూపాయల ఆర్థిక సహాయము అందించడము జరిగినది.
వివాహ కానుక పథకం క్రింద 46 మంది కార్మిక కుటుంబాలకు 13 లక్షల 80 వేల రూపాయలు ఆర్థిక సహాయము అందించడము జరిగి%శీ%ది.

**జిల్లా ప్రజా పరిషత్:**
15 వ ఆర్థిక సంఘం నిధులు ఒక్కొక్క జిల్లా ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులకు 32 లక్షల 81 వేల రూపాయలు అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగింది. 15 వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా పి హెచ్ సి బీబీనగర్ మరియు పి హెచ్ సి వలిగొండ నూతన భవనముల నిర్మాణము మరియు పి హెచ్ సి తంగెడుపల్లె భవన మరమ్మత్తులు మరియు ఆరోగ్య సిబ్బంది శిక్షణ కార్యక్రమాల కొరకు జిల్లా పరిషత్ నిధులు క్రింద 4 కోట్ల 75 లక్షల రూపాయలు విడుదల అయినవి.

**యువజన సర్వీసులు మరియు క్రీడలు:**
జిల్లాలో గ్రామీణ ప్రాంతాలలో 10 ఉచిత వేసవి శిక్షణ శిభిరములలో 630 మంది 14 సంవత్సరాముల లోపు వయస్సు కలిగిన బాల బాలికలకు అనుభవము కలిగిన పి డి/పి ఈ టి / సీనియర్ ప్లేయర్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగింది

**ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ:**
జిల్లాలో గీత కార్మికుల సంక్షేమ కార్యక్రమములో భాగంగా 2023-24 సంవత్సరములో 53 మంది గీత కార్మికుల కుటుంబాలకు 2 కోట్ల 11 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా అందజేయడం జరిగినది.
తెలంగాణాకు వన మహెూత్సవం కార్యక్రమము భాగంగా 25 వేల 100 ఈత, కర్జూర మొక్కలు నాటడం జరిగింది.

**సహకార శాఖ:**
జిల్లాలో 632 సహకార సంఘములు ఉన్నవి మరియు 21 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములలో కంప్యుటరీకరణ పూర్తి అయినది.

**గనులు మరియు భూగర్భ శాఖ:**
ఈ ఆర్థిక సంవత్సర%శీ%లో 34 కోట్ల 64 లక్షల రూపాయల ఖనిజ ఆదాయం సాధించడం జరిగింది.
జిల్లాలో గనులు- ఖనిజాల గుత్తేదారుల ద్వారా 54 కోట్ల 46 లక్షల రూపాయలు ఖనిజ సంస్థ నిధిలో జమ చేయడం జరిగింది.

**విపత్తుల స్పందన మరియు అగ్నిమాపక శాఖ:**
జిల్లాలో అగ్ని ప్రమాదములను నియంత్రించే సామ- ర్థ్యం గల అధునాతన 3 అగ్నిమాపక వాహనాలు "మల్టీ పర్పస్ టెండర్" మరియు మూడు "మిస్ట్ బుల్లెట్" లను అందుబాటులో ఉంచడం జరిగింది. రాష్ట్ర ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటివరకు జిల్లాలోని 6 అగ్నిమాపక కేంద్రాల పరిధిలో జరిగిన మొత్తం 2 వేల 84 అగ్ని ప్రమాదాలలో 470 కోట్ల 03 లక్షల రూపాయల ఆస్తిని కాపాడటం జరిగింది. జిల్లాలో జరిగిన వివిధ అగ్ని ప్రమాదములలో 48 మందిని ప్రాణాలతో కాపాడటం జరిగింది. ఆలేర్ లో నూతన అగ్నిమాపక కేంద్ర భవనము నిర్మించుటకు 1 కోటి రూపాయలు మంజూరి చేయడం జరిగింది.

**పోలీస్ శాఖ :**
మన రాచకొండ పోలీసులు ఫ్రెండ్లీ పోలీసు విధానాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ మన రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నారు. నేరాల నియంత్రణకై జిల్లాలో అన్ని గ్రామాలలో, పట్టాణాలలో ముఖ్యమైన కూడళ్ళలో 13 వేల 841 సి.సి కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగి%శీ%ది. జిల్లా ప్రజలలో సాంఘిక దురాచారాలపై అన్నీ ముఖ్యమైన ప్రాంతాలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తూ ప్రజలలో సరియైన అవగాహన కల్పిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకెళ్ళి అభివృద్ధి ఫలాలను ప్రజలందరికి అందేటట్లు చేయడానికి సహకరిస్తున్న గౌరవ ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, బ్యాంకర్లకు మరియు శాంతి భద్రతలు పరిరక్షిస్తున్న పోలీస్ అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు మరియు విద్యార్థిని విద్యార్థులకు శుభాశీస్సులు తెలియచేస్తూ ఇదే స్ఫూర్తితో అందరము కలిసికట్టుగా పనిచేసి మన జిల్లా సర్వతోముఖాభివృద్ధికి పాటుపడదా%శీ%. ఆ దిశలో మనమ%శీ%దరం అంకితమై శ్రమిస్తూ. తెలంగాణ రాష్ట్రం లో యాదాద్రి భువనగిరి జిల్లా ను అగ్రగామి గా నిలుపుదాం. అగ్నిమాపక, ఎన్ డి ఆర్ ఫ్, వెపన్స్,స్టాల్స్ ప్రదర్శనలు చేశారు. నృత్యం ప్రదర్శనలు, ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,జడ్పీ సి ఈ ఓ శోభా రాణి,ఆలేరు మార్కెట్ చైర్మన్ ఐనల చేతన్య మహేందర్ రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి కృష్ణా రెడ్డి, జిల్లా అడిషనల్ డిసిపీ లక్ష్మి నారాయణ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఫైర్ అధికారి మధు సూదన్ రావు,మధుకర్, ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారి దామోదర్ సింగ్, గౌతమ్ కుమార్ అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

భువనగిరి,డిసెంబర్ 8(ప్రజాజ్యోతి):
భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (గంజు హై,స్కూల్) కు చెందిన 2006ు07 సంవత్సరం చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వ,విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ను భువనగిరిలో నిర్వహించారు. 17సంవత్సరాల తర్వాత విద్యార్థులందరూ ఒక చోటా కలుసుకున్నారు. ఒకరితో ఒకరు తమ జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందంగా గడిపారు. తమకు విద్యా బోధనలు నేర్పిన ఉపాధ్యా యులను,శాలువాతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో ఉ పాధ్యా యులు శేషగిరిచారి ప్రభాకర్, రమేష్, చిన్న చారి విద్యార్థులు హరినాథ్ మాస్ రెడ్డి సత్తిరెడ్డి లింగా నాయక్ బాలకృష్ణ సిద్దులు,కిషన్ శ్రీనివాస్ రాజు కొండల్ షఫీ నరేందర్ మహేష్ సరల మహేశ్వరి,రాని,మీనా కళ్యాణిలు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి



## మృతుల కుటుంబాలను ప్రదర్శించిన ఎమ్మెల్యే మందుల సామేలు

నాగారం డిసెంబర్ 08 ప్రజా జ్యోతి.
మండల పరిధిలో వర్ధమానుకోట గ్రామానికి చెందిన దర్శనం రాములమ్మ మరణించగా వారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి



కుటుంబాన్ని పరామర్శించి 5000 ఆర్థిక సహాయం చేసి అనంతరం బుర్ర వెంకన్న ఇటీవల మరణించగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించి 5000 వేల ఆర్థిక సాయం చేశారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు తుడుసు లింగయ్య, పానుగంటి నరసింహారెడ్డి, ఎలమ కంటి సోమయ్య, వడ్లకొండ వేణు, బొజ్జ బిక్షం, బండగోర్ల జనార్ధన్, మురళి, రామ్మూర్తి ,నరేష్, ఎర్ర యాదగిరి, వెంకన్న మహేష్, పరశురాములు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మత్స్యాద్రి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం

వలిగొండ డిసెంబర్ 08(ప్రజాజ్యోతి న్యూస్): మండలంలోని దుప్పల్లిలో ఆదివారం మండలకేంద్రానికి చెందిన మత్స్యాద్రి ఆసుపత్రి వారి సౌజన్యంతో




150 మంది రోగులకు వైద్య పరీక్షలు, రక్త పరీక్ష ,షుగరు ఉచిత పరీక్షలు డాక్టర్ సాయి కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించి వారికి ఉచిత%శీ%గా మందుల పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ పసుల సుధాకర్ వైద్య సిబ్బంది,నర్సింహా చారి, దివ్య, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి)
పట్టణ కేంద్రంలోని పద్మశాలి చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురికి



కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి చేనేత టై అండ్ డై అధ్యక్షులు భారత లవ కుమార్ పోచంపల్లి పద్మశాలి చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు అంకం పాండు ఉపాధ్యక్షులు భారత భూషణం ప్రధాన కార్యదర్శి బొమ్మ హరి శంకర్ సహాయ కార్యదర్శి బిట్ల గణేష్ కోశాధికారి రుద్ర సూర్యప్రకాష్ డైరెక్టర్లు పొట్టబత్తిని వేణు కుమార్ కటకం శ్యాంసుందర్ గుండేటి శివరాజ్ కూరపాటి భాస్కర్ గుండు రాజేశ్వరి గుర్రం హేమలత రాష్ట్ర చేనేత నాయకులు చింతకింది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే శనిగ్రహం

మొదటిపేజీ తరువాయి..

సొంత పనులకు కనీసం శంకుస్థాపన చేసే దమ్ము లేదని దుయ్యబట్టారు. కేసీఆర్ కలల ప్రాజెక్టు, దేశంలో అతి పెద్దదైన యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టును కట్టుకున్నామని, అదంతా కేసీఆర్ విజన్, ముందు చూపు అని తేటతెల్లమైందని గుర్తు చేశారు. 2027 నాటికి 24 వేల మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తికి చేరుకోవాలని టార్గెట్ గా పని చేసినమని, కేసీఆర్ చేసిన కృషితో పట్టుదలతో యాదాద్రి ప్లాంట్ ను పూర్తి చేశామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే శని గ్రహమని కాంగ్రెస్ హయాంలోనే ఫ్లోరైడ్ మహమ్మా విజృభించి మానవాళికి పెను ప్రమాదంగా నిలిచిందని, అలాంటి మహమ్మరిని కేసీఆర్ భగీరథ నిటితో రూపుమాపారని తెలిపారు.నల్లగొండ జిల్లా మంత్రి మతిస్థిమితం లేకుండా మాట్లాడాతున్నాడని, యాదాద్రి ప్లాంట్ ను కులగొడతామంటూ ప్రగల్భాలు పలికాడని, టిఎన్జిటి కేస్ ల లో కోమటిరెడ్డి ప్రమేయం ఉందేమో అని అనుమానం కలుగుతుందని వ్యా ఖ్యానించారు. యాదాద్రి ప్లాంట్ ప్రారంభోత్సవాన్ని అడ్డుకుంటాడేమో అనుకున్నాము. కానీ బుద్ధి తెచ్చు కొని ఆ పని చేయలేదని ఎద్దేవాచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం యాదాద్రి ప్లాంట్ కు,మెడికల్ కాలేజీకి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, కెసిఆర్ ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతోనే అవి పూర్తి చేశామని, కేసీఆర్ వ్యవసాయ రంగంపై తీసుకున్న సంచలనాత్మక చర్యలతో నల్లగొండ జిల్లా అధిక మొత్తంలో లబ్ది పొందిందని అన్నారు. నేడు రాష్ట్రంలో 30 వేల కోట్లను అన్నదాతలకు ఏగ్గొట్టారని, రైతులకు రూ. 12 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని, నిన్న రేవంత్ సభలో మాట్లాడుతుంటేనే ప్రజలు సభ నుంచి వెళ్లిపోతున్నారని అప్పుడు కేసీఆర్ వస్తుంటే ప్రజల్లో ఉత్సాహం పెల్లుబికేదని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి కి ఏతులు ఎక్కువ అయ్యాయని, మేము ఇచ్చిన ఉద్యో గాలను రేవంత్ సిగ్గు లేకుండా తన ఖాతాలో వేసుకుం టున్నాడని, ఉదయ సముద్రం ప్రాజెక్టును కూడా మేమే ట్రయల్ రన్ చేసి నీళ్లు ఎత్తి పోసామని, దాన్ని మళ్ళీ నిన్న ట్రయల్ రన్ చేసి హంగామా చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అల్ప సంతోషిగా నిలిచారని వ్యాఖ్యానించారు. అసలు వాస్తవాలు అన్ని ప్రజలకు తెలుసునని, ఎస్ఎల్బిసి ప్రాజెక్టు లో టిబిఎమ్ మిషన్ ను కుట్ర పూరితం గా తెచ్చింది ఎవరో ప్రాజెక్టు ఆలస్యానికి కారణం ఎవరో త్వరలోనే ప్రజలకు వెల్లడిస్తానని, మూసి ప్రక్షాళన సైతం మేమే మొదలు పెట్టామని అంటూ అసలు నల్లగొండ ను సర్వనాశనం చేసింది కాంగ్రెస్ పార్టీ అని వ్యవసాయంను ఆగం చేస్తున్నారని ఆగ్రహ వ్యక్తం చేశారు. నల్లగొండ కు గోదావరి జలాలను తెచ్చింది కేసీఆర్ అని ఇవ్వాళ గోదావరి నీళ్లను బంద్ పెట్టింది మాత్రం కాంగ్రెస్ నాయకులు అని ఆరోపించారు. కాళేశ్వరం తోనే రాష్ట్రంలో ధాన్యం దిగుబడులు గణనీయంగా పెరిగాయని, కాళేశ్వరం గొప్పతనం కాంగ్రెస్ మూరు□లకు అర్థం కాపోవడంతో నల్లగొండ జిల్లా ఐదేళ్లు వెనక్కి పోయిందని, జిల్లా మంత్రులు దద్దమ్మ ల్లాగా పలాయనం చిత్తగిస్తున్నారని విమర్శించారు.అసలు అభివృద్ధి అంటే ఏంటో వీళ్లకు తెలియదంటూనే జిల్లాను దోచుకొని మంత్రులు జేబులు నింపుకుటున్నారని విమర్శించారు.

కేసీఆర్ ప్రజల గుండెల్లో వున్నారని, కేసీఆర్ ప్రజల మనసుల్లో గూడు కట్టుకున్నారని, రేవంత్ కు కేసీఆర్ అంటేనే వణుకు వస్తున్నదని, కాంగ్రెస్ మాత అనే విగ్రహన్ని వాళ్ళు పెట్టుకుం టున్నారని, కాని మేము మాత్రం అంగీకరించే ప్రసక్తే లేదని, కాంగ్రెస్ మాత మాకు నచ్చలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ సొంత మాత విగ్రహం తరహాలో ప్రతిష్టించబోతున్న విగ్రహాన్ని సచివాలయంలో పెట్టొద్దని బిఆర్ఎస్ పార్టీ అంగీ కరించటం లేదని తెలిపారు. ప్రజలు సైతం కాంగ్రెస్ పార్టీ కి చెందిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని అంగీకరించేది లేదంటూ బహిరంగంగానే వ్యతిరేకి స్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ మాత విగ్రహాన్ని సెక్రటేరియట్ లో కాదు గాంధీభవన్ లో పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, కల్లు గీత కార్మిక సంస్థ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్,మాజీ మార్కెట్ చైర్మన్ బొర్ర సుధాకర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ రెగట్టే మల్లిఖార్జున రెడ్డి, మాజీ ఆర్వో మాలే శరణ్యారెడ్డి, నల్లగొండ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కరీం పాషా, బక్క పిచ్చయ్య, కొండూరి సత్యనారా యణ,లోడంగి గోవర్ధన్, పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, తిప్పర్తి,కనగల్,నల్గొండ, నార్కెట్ పల్లి, మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి, అయితగొని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి, బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఏడవ వార్డు కౌన్సిలర్ మారగోని గణేష్, మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాస రెడ్డి, మెరుగు గోపి, చెర్వు గట్టు మాజీ చైర్మన్ మేకల రాజి రెడ్డి,మాజీ ఎంపీటీసీ ఉట్కూరు సందీప్ రెడ్డి మాజీ సర్పంచులు, కడారి కృష్ణయ్య సిరిగిరి వెంకట రెడ్డి, కోట్ల జయపాల్ రెడ్డి,విద్యార్థి నాయకులు బొమ్మర బోయిన నాగార్జున, కట్ట శ్రీను, ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## 60 ఏళ్ళు పైబడిన వారికి ఉచిత వైద్య శిబిరం

నాంపల్లి ,డిసెంబర్,08(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక గ్రామపంచాయతి కార్యాలయం ఆవరణలో సోమవారం ఉచిత 'వైద్య శిబిరం' కామినేని హాస్పిటల్, నార్కట్ పల్లి వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగును. వయసుతో పాటు వచ్చే అనేక రకాల జబ్బులకు వైద్యం చేయించుకోవడం నిరుపేదలకు ఎంతో కష్టమైన పని.60 ఏళ్లు పైబడిన వయోవృద్ధులకు ఆరోగ్యపరంగా పూర్తిస్థాయిలో కామినేని ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హాస్పిటల్ వారు ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు ఉచిత చికిత్స అందిస్తున్న సందర్భంలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

## పెండింగ్ బిల్లులు ఇప్పించాలని కేసీఆర్ కు వినతి పత్రం అందజేత

**తెలంగాణ సర్పంచుల సంఘం జాక్ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్**

సంస్థాన్ నారాయణపురం,
డిసెంబర్ 08, (ప్రజాజ్యోతి) : తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను ఇప్పించాలని తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కోరారు. త్వరలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో



సుర్వి యాదయ్య గౌడ్ ఆదివారం బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కెసిఆర్ నూతన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి పలు అభివృద్ధి పథకాలను అమలు చేసినట్లు తెలిపారు. 2019- 24 వరకు దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు అద్భుతమైన ప్రగతిని సాధించినట్లు తెలిపారు. పల్లె ప్రగతి తో గ్రామాల రూపు రేఖలే మారిపోయాయని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచాయన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం సర్పంచులు ఎంతో కష్టపడి పని చేశారని తెలిపారు. గ్రామపంచాయతీలను అభివృద్ధి చేసే క్రమంలో సర్పంచ్లకు లక్షలాది రూపాయల పెండింగ్ బిల్లులు రావాల్సి ఉందన్నారు. సర్పంచులకు రావలసిన బిల్లుల కోసం అసెంబ్లీలో చర్చించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి బిల్లులను ఇప్పించి సర్పంచులను ఆదుకోవాలని కేసీఆర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు పాల్గొన్నారు.

## వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే సంబరాలు..!

మొదటిపేజీ తరువాయి..

భవన నిర్మాణ పనులను సైతం బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తన తండ్రి దివంగత మాజీ ఎమ్మెల్యే నోముల నరసింహాయ్య పూర్తి చేశారని గుర్తు చేశారు.ఏడాది కాలంలో ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి నియోజకవర్గానికి ఏం పనులు చేశాడో ప్రజలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు రైతుబంధు, రైతు బీమా,వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు,కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్,దళిత బంధు, వృద్దులు,వికలాంగులు,ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు,చేనేత కార్మికులకు పింఛన్లు అందించిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే చెప్పారు. అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తవుతున్న గత ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన 6 హామీలలో ఒక్క హామీని అమలు చేసిన దాఖలాలు లేవని తెలిపారు.యాదాద్రి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్,నల్లగొండ మెడికల్ కాలేజ్ ఏర్పాటుచేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ కే ధక్కుతుందని చెప్పారు. నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు.ప్రస్తుత నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి ఏడాది కాలంలో ఏ ఒక్క పని చేసిన దాఖలాలు లేవు.ప్రస్తుతం ఎమ్మెల్యే చేస్తున్న వికృతి చేష్టలు చూసి తన తండ్రి జానారెడ్డి సిగ్గుతో ఏదో ఒక రోజు తలదించుకునే రోజు వస్తుందని అన్నారు.అధికారం ఎవరికి శాశ్వతం కాదు,ఈరోజు అధికార పార్టీ నాయకులు ఏ విధానాన్ని అనుసరిస్తున్నారో మేము అధికారంలోకి వచ్చిన తర్వాత వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య,తాటి సత్య పాల్, జటావత్ రవి నాయక్, నాగులవంచ తిరుపతిరావు,పట్టణ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్,మాజీ మార్కెట్ చైర్మన్ లు జవ్వాజి వెంకటేశ్వర్లు, కామెర్ల జానయ్య,మాజీ ఎంపీపీ అనుముల ఏడుకొండలు,వెంకట్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్లు చాపల సైదులు,రావుల లింగయ్య,సురభి రాంబాబు,ఆవుల సైదులు,యూత్ అధ్యక్షుడు పగడోజు సైదాచారి, మెండే సైదులు,జానకి రాములు, మధు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

సోమవారం, 09 డిసెంబర్ 2024

# వాసవి యూత్ క్లబ్ సామాజిక సేవలు అభినందనీయం

**ఉచిత ఆయుర్వేద మెగా వైద్య శిబిరం ప్రజలకు ఎంతో ఉపయోగం**
**హైదరాబాదు నుండి మెగా వైద్య శిబిరానికి వైద్యులు రావడం ప్రశంసనీయం**
**ఆయుర్వేద వైద్య సేవల ప్రయోజనాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి... టిపిసిసి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి**
**వాసవి యూత్ క్లబ్ ఆయుర్వేద ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన**

కోదాడ టౌన్, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి) : కోదాడ వాసవి యూత్ క్లబ్ సామాజిక సేవలు ప్రశంసనీయమని





టి పి సి సి డెలిగేట్ సిహెచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, సూర్యాపేట గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావులు అన్నారు. ఆదివారం కోదాడ బాలుర ఉన్నత పాఠశాలలో కోదాడ వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆయుర్వేద మెగా వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఆయుర్వేద వైద్యంలో నిపుణులైన నిపుణులైన వైద్యులు హైదరాబాద్ నుండి కోదాడకు వచ్చి పట్టణ ప్రజలందరికీ ఉచితంగా వైద్య సేవలు అందించడం ప్రశంసనీయమన్నారు. పట్టణ ప్రజలు వాసవి క్లబ్ సామాజిక సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ సందర్భంగా పలువురు వైద్యులు మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యంతో ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని సైడ్ బెనిఫిట్స్ ఉంటాయన్నారు ఆయుర్వేద వైద్యం రోగాలను శాశ్వతంగా నివారిస్తుంది అన్నారు ఈ సందర్భంగా హైదరాబాదు నుండి వచ్చిన వైద్యులను వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సుమారు 500 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, జిల్లా పెట్రోలియం డీలర్స్ సంఘ అధ్యక్షులు ఇమ్మడి రమేష్, నాయకులు పైడిమర్రి సత్యబాబు గరినే శ్రీధర్ ఓరుగంటి పాండు, ఖదీర్, రాయపూడి వెంకటనారాయణ ,కొమరగిరి రంగారావు, పందిరి సత్యనారాయణ, వాసవి క్లబ్ బాధ్యులు పబ్బ గీత చల్లా లక్ష్మీనరసయ్య, గుడుగుంట్ల అఖిల్, బెలిదే భరత్, ఓరుగంటి నిఖిల్, వైద్యులు శ్రీజా రెడ్డి లక్ష్మీ ప్రసన్న అమృత, హరీష్ ,సుప్రీమ్, ప్రవల్లిక, మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక సత్యనారాయణ వ్రతం

కోదాడ టౌన్ ,డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి): కోదాడలో బ్రహ్మా కుమారిస్ వారి ఆధ్వర్యంలో బెంగుళూరు పట్టణానికి



చెందిన రాజయోగి బి కే మంజునాథ్ సమక్షంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు 108 పుణ్య దంపతులతోకనీ వినీ ఎరుగని రీతిలో నిర్వహించారు. ఆధ్యాత్మిక రహస్యాలతో శ్రీ సత్యనారాయణ స్వామి అసలు వృత్తాంతం దాని అంతరార్థం, ప్రతి మానవుడు ఆ కథలోని నీతిని తెలుసుకొని శ్రీ సత్యనారాయణ స్వామి రీతిగా ఉన్నప్పుడే ఈవిశ్వం స్వర్గమయమౌతుందని చక్కగా వివరణతో అర్థమయ్యేటట్లుగారాజయోగి బీకే మంజునాథ్ వివరించారు. ఏ భక్తులైతే ఈ వ్రతాన్ని ఆచరించారో వారు ధన్యులైనారు. ఆద్యంతం చాలా క్రమశిక్షణ, ప్రశాంతంగా ప్రతి ఒక్కరూ ఆ భగవంతుని అనుభూతి చెందుతారని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆత్మజ్ఞానం ఆ శివ పరమాత్మ ద్వారా తెలుసుకొని ఎవరికి వారే వారి జీవితాలని సుఖశాంతులమయంగా చేసుకోవచ్చని చక్కగా వివరణతో వ్రతాన్ని చేయించారు . బ్రహ్మకుమారీల యోగశక్తితో పూజా కార్యక్రమం దిగ్విజవంతం అయినది. ప్రతీ ఒక్కరూ రోజు తమ కోసం ఒక గంట సమయం కేటాయించి రాజ యోగ మెడిటేషన్ చేసుకుని సుఖ





శాంతులతో జీవించాలని వారు కోరారు.

# కాంగ్రెస్ ముందుగా 6 గ్యారంటీలు,అమలు చేసి ఉత్సవాలు నిర్వహించాలి

## బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి.

భువనగిరి డిసెంబర్ 8(ప్రజాజ్యోతి) కాంగ్రెస్ పార్టీ ముందుగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని,420 హామీలను నెరవేర్చిన తర్వాత ఉత్సవాలు జరపాలని బి




ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చింతల,వెంకటేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం,బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి,మాట్లాడారు. మాజీ,ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల పక్షాన పోరాడి,సీఎం అయిన పది సంవత్సరాల లో తెలంగాణలో అభివృద్ధిలో నెంబర్వన్ గా తీర్చిదిద్దారని అన్నారు. కాంగ్రెస్,పార్టీ కల్లబొల్లి మాటలు,అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు.సీఎం రేవంత్ రెడ్డి,తన కుర్చీ గౌరవాన్ని కాపాడాలని,తన 40 సంవత్సరాల జీవితంలో ఇలాంటి సీఎంను చూడలే దన్నారు.రియల్ ఎస్టేట్ 26% పెరిగిందాని చెప్పడం ప్రజలను మోసగించడమే అన్నారు. సీఎం,స్థాయి వ్యక్తీ అబద్దాలు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎస్ ఎల్ బీ సి టన్నల్, బ్రాహ్మణవెల్లం ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసే ప్రారంభించినట్లు మాట్లాడు తున్నారని,9 నెలల్లో సీఎంగా పూర్తిగా విఫలం చెందారని అన్నారు.బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అదృష్టవంతులనితెలంగాణను సాధించిన వ్యక్తి కెసిఆర్ నాయకత్వంలో పనిచేసి నందుకు గర్వపడా లన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కార్యకర్తలు ముందుండి పోరాటం,చేయాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్,మాజీ మంత్రులు,కేటీఆర్,జగదీష్ రెడ్డి,నాయకత్వంలో సంక్షేమ పథకాలపై నిలదీస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలన్నారు.మూసి పునర్జీవాన్ని ఎవరు అడ్డుకోవడం లేదని,బడ్జెట్ విషయంపైనే మాట్లాడినట్లు తెలిపారు.సంవత్సర కాలంలో 85000 కోట్ల అప్పు చేశారు... ఆలేరు,మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఒక సంవత్సర కాలంలో 85 వేల కోట్ల,అప్పు తీసుకువచ్చి ఎలాంటి ప్రాజెక్టు కట్టలేదని, అందుకోసం విజయోత్సవాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో భువనగిరి ప్రాథమిక వ్యవసాయ,సహకార,సంఘం చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన,ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్,కుతాడి సురేష్ వల్లపు విజయ్,మాజీ ఎంపీటీసీలు రాసాల మల్లేష్ యాదవ్,సామల వెంకటేష్, పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,దండ బోయిన బాల్రాజ్ లు,పెంట నితీష్, తుక్కాపూర్ మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి,బతక అశోక్,మోతే మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీ ఎన్నిక

## ఎమ్మార్పీఎస్ చివ్వేంల మండల అధ్యక్షుడిగా కొంగల సతీష్.

చివ్వెంల డిసెంబర్ 08(ప్రజా జ్యోతి): చివ్వెంల మండల కేంద్రంలోని వెంకట్ రెడ్డి పంక్షన్ హాల్ లో ఆదివారం ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్ పి సూర్యాపేట నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎర్ర వీరస్వామి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు,ఎమ్మార్పీఎస్,ఎమ్మెస్ పి సూర్యాపేట ఇన్చార్జ్ ములకలపల్లి రవి ముఖ్యఅతిథిగా విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అడుగుజాడల్లో ఉద్యమాన్ని ముందుకు నడిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం చివ్వేంల మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా కొంగల సతీష్ ,ప్రధాన కార్యదర్శిగా కాంపాటి సాగర్,ఉపాధ్యక్షులుగా భాషపంగు




బుచ్చిబాబు,అధికార ప్రతినిధి మోలుగురి సునీల్,సంయుక్త కార్యదర్శి కోడి లక్ష్మణ్,సహాయ కార్యదర్శి మొండి కత్తి మనోజ్ ను ఎన్నుకున్నారు. తదుపరి ఎంఎస్పి మండల అధ్యక్షుడిగా చెరుకుపల్లి కిరణ్,ఉపాధ్యక్షుడిగా మొండి కత్తి జానకి రాములు,కార్యదర్శిగా యాసాని రోహిత్ ను ఎన్నుకున్నారు. అనంతరం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కొంగల సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడి పదవి ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకుల%శీ%దరికీ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ,జిల్లా కమిటీ ఆదేశాల మేరకు పనిచేస్తానని,మాదిగ సోదరుల కష్టనష్టాల్లో పాల్గొని వారికి అండగా ఉంటానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బొడ్డు విజయ్ కుమార్,సిరపంగి లింగస్వామి,చెరుకుపల్లి సతీష్,భాషిపంగు వీరు సిరపంగి నవీన్,ఆది మల్ల మోహన్,రేమిడాల జగదీష్,ఏర్పుల మహేందర్,ఏర్పుల పృధ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
సోమవారం, 09 డిసెంబర్ 2024

## శ్రీ బసవలింగేశ్వర పద్మశాలి సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

### – వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి పురుషోత్తం

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 08 (ప్రజాజ్యోతి)
శ్రీ బసవలింగేశ్వర పద్మశాలి సంఘం అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చేయాలని వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి పురుషోత్తం అన్నారు.



పట్టణ కేంద్రంలోని బసవలింగేశ్వర కాలనీలోని పద్మశాలి సంఘం ద్వితీయ సంవత్సర సర్వ సభ్య సమావేశం కాలనీలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ బసవలింగేశ్వర పద్మశాలి సంఘం ద్వితీయ సంవత్సరం ఎన్నిక వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి పురుషోత్తం గుండు సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏర్పాటు జరిగినది. అధ్యక్షులు వేముల ఎలేందర్ ఉపాధ్యక్షులు వల్లందాస్ నరేందర్ ప్రధాన కార్యదర్శి పగడాల నరేష్ సహాయ కార్యదర్శి జి మహిళా కార్యవర్గ సభ్యులు కర్నాటి లక్ష్మి కొంగరి నాగమణి ఎన్నికయ్యారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గరిడేపల్లి,డిసెంబర్ 8(ప్రజా జ్యోతి):
గరిడేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ పదవ తరగతి పూర్తయిన విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ముందుగా బోధించిన ఉ



పాధ్యాయులకు ఘనంగా సన్మానించి జ్ఞాపకలను అందజేశారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉన్నత శిఖరాలకు చేరుకోని అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.గతంలో విద్యార్థులుగా ఉన్న మీరు మీ పిల్లలను కూడా క్రమశిక్షణతో పెంచాలని సూచించారు. స్నేహితులందరూ ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆటపాటలతో సంతోషంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృతా రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, దయాకర్,రామ్ రెడ్డి,ప్రభాకర్, వెంకటమ్మ,రవీందర్ మరియు పూర్వ విద్యార్థులు బాల సైదులు,వేణుగోపాల్,గొడుగు సైదులు,రామాంజనేయులు, నజీర్,సోనీ,బిబి,జానీ,సరస్వతి,పావని,నాగమణి,నాగేంద్ర, కైక,రజిని తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచల గిరి ప్రదర్శనకు ప్రత్యేక బస్సులు

### ఆర్టీసీ ఆర్ఎం జానీ రెడ్డి

నల్లగొండ, డిసెంబర్ 8 (ప్రజాజ్యోతి):
తమిళనాడు లోని అరుణాచల గిరి ప్రదర్శన కోసం డిసెంబర్ 13 తేదీ సాయంత్రం 7 గంటలకు అన్ని డిపోల నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు ఉమ్మడి నల్గొండ రీజినల్ మేనేజర్ కె. జాని రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి పౌర్ణమికి రద్దీని బట్టి ప్రత్యేక సర్వీసులు నడిపిస్తామని, అరుణాచలం వెళ్ళే భక్తులకు ఆంధ్రప్రదేశ్ లోని కాణిపాకం, తమిళనాడు లోని వేలూరు గోల్డెన్ టెంపుల్ దర్శనం ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 9298008888 ను లేదా అన్ని సమీప బస్ స్టేషన్ లలో సంప్రదించాలని పేర్కొన్నారు.



## 24 గంటల్లో దొంగను పట్టుకున్నారు... సొత్తు రికవరీ

### మరో చోరీ కేసులో లక్ష 79వేల నగదు రికవరీ

మిర్యాలగూడ, డిసెంబర్ 08,( ప్రజాజ్యోతి ): ఆధునిక సాంకేతికతను వినియోగించుకుని 24 గంటల్లో చోరీ నిందితుడిని పట్టుకున్నారు



మిర్యాలగూడ రూరల్ పోలీసులు. పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుడు వివరాలను డిఎస్పీ కే. రాజశేఖర్ రాజు వెల్లడించారు. ఈనెల 6వ తేది అర్ధరాత్రి మిర్యాలగూడ పట్టణ శివారులోని గణేష్ నగర్ లోని పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో గర్భగుడి గ్రిల్స్ తాళం పగలగొట్టి గుర్తుతెలియని దుండగుడు ఉత్సవమూర్తులైన పార్వతి శంకరుడు చండీశ్వరుడి పంచలోహ విగ్రహాలు, శఠగోపం, రెండు బంగారు పుస్తెలు దొంగలించకపోయాడు. గమనించిన ఆలయ పూజారి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసులు ఛాలెంజింగ్ గా తీసుకున్న ఎస్సై పిల్లి లోకేష్ సిఐ కె.వీరబాబు ఆధ్వర్యంలో దర్యాప్తు ప్రారంభించారు. సమీపంలో ఉన్న సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలించి దొంగను గుర్తించి ఆదివారం తెల్లవారుజామున అలగడప టోల్ గేటు వద్ద నిందితుడు ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం, రాజీవ్ కాలనీకి చెందిన బీబాద్ద మంజిత్ సింగ్ ను అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి అత్తగారిళ్ళు మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ కావడంతో తరచూ వచ్చి పోతూ పట్టణంలో పలుచోట్ల దొంగతనాలకి పాల్పడుతున్నాడని గుర్తించారు. ఆగస్టు నెలలో యాద్గార్పల్లి గ్రామ



శివారులో గల పార్వతీ సమేత గస్తీశ్వర స్వామి దేవాలయంలో తాళాలు పగలగొట్టి అమ్మవారి పట్టు వస్త్రాలు దొంగలించకపోయాడు. దొంగిలించిన సొత్తును నెంబర్ లేని టీవీఎస్ ఎక్సెల్ బండి పై ఖమ్మం తరలించేందుకు ప్రయత్నిస్తుండగా చాకచక్యంగా పోలీసులు పట్టుకున్నారు. అదిరి వద్ద సత్తు రికవరీ చేసి కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించినట్లు తెలిపారు. మరో కేసులు మిర్యాలగూడ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో ఈనెల నాలుగో తారీఖున బొమ్మ కంటి రామ్ కుమార్ ఇంటిలో1.80 లక్షల నగదు చోరీకి గురికావడంతో ఈ కేసులో మిర్యాలగూడ పట్టణం తాళ్లగడ్డకు చెందిన నిందితుణ్ణి అదుపులోకి తీసుకొని 1.79 లక్షల నగదు రికవరీ చేసినట్లు తెలిపారు.రెండు కేసుల్లో చాకచక్యంగా వ్యవహరించి నిందితుల్ని పట్టుకున్న రూరల్ సీఐ కె వీరబాబు, వన్ టౌన్ సీఐ కే,కరుణాకర్, ఎస్ఐపి లోకేష్, ఏఎస్ఐడి రాములు నాయక్, కానిస్టేబుల్ సైదా నాయక్, శంకర్, శ్రీనివాస్,రవికుమార్ లను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా చామల కేశవ రెడ్డి

నిడమనూరు, డిసెంబర్ 08(ప్రజాజ్యోతి):
నిడమనూరు మండలంలోని రేగులగడ్డ గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా చామల కేశవరెడ్డి



నియమితులైయ్యారు. ఈసందర్భంగా నూతనంగా నియమితులైన ఆదివారం ఎండోమెంట్ అధికారులు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఆలయ కమిటీ చైర్మన్ గా చామల కేశవరెడ్డి ని నిడమనూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యడవెల్లి రంగశాయిరెడ్డి , నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ ల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ గా చామల కేశవరెడ్డి, పాలకవర్గ సభ్యులను ప్రమాణస్వీకారం చేయించారు.నూతన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నూతన చైర్మన్ చామల కేశవరెడ్డి కావడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం నూతన చైర్మన్ చామల కేశవరెడ్డి మాట్లాడుతూ ఆలయం అభివృద్ధి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.
అదేవిధంగా పాలకవర్గ సభ్యులుగా బోల్లెంపల్లి కలమ్మ, పిల్లి సైదమ్మ, చామల రాంరెడ్డి, మల్లికంటి అంజయ్య, నియమితులైయ్యారు.
ఈ కార్యక్రమానికి నిడమానూర్ మండలం మాజీ జడ్పీటీసీ నందికొండ రామేశ్వరిమాట్టరెడ్డి ,వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ





శ్రీనివాసరెడ్డి ,టిపిసిసి డెలికేట్ సభ్యులు ముంగి శివమారయ్య, నిడమనూరు మండల మాజీ యూత్ అద్యక్షులు కాంగ్రెస్ నర్సింగ్ విజయ్ కుమార్ గౌడ్ ,మేరెడ్డి వెంకటరమణ ,బొల్లెంపల్లి కోటేష్ ,తదితరులు, పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో 8 గొర్రె పిల్లలు మృతి

చింతలపాలెం డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి) : వీధి కుక్కలు దాడి చేయడంతో 8 గొర్రె పిల్లలు మృతి చెందిన సంఘటన చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన దొంగల సైదులు గొర్రెలను పెంచుతున్నాడు. ఆదివారం గొర్రెలను మేతకు తీసుకువెళ్తూ గొర్రె పిల్లలను కొట్టం లోనే ఉంచి వెళ్ళాడు. ఆదివారం మధ్యాహ్నం కొట్టం లోకి దూరిన కుక్కలు మూగజీవాలపై తీవ్రంగా దాడి చేశాయి, కుక్కల దాడిలో 8 గొర్రె పిల్లలు మృతి చెందాయి. మరి కొన్నిటికి తీవ్ర గాయాలయ్యాయి. జీవాల మృతితో 50 వేలకు పైగా నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు. కొన్ని రోజుల క్రితం పులిచింతల ప్రాజెక్టు కాలనిలో కూడా కుక్కల దాడిలో 20 పైగా జీవాలు మృతి చెందాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి గ్రామాల్లో కుక్కల బెడద నివారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
సోమవారం, 09 డిసెంబర్ 2024

# భూతల్లికి మొక్కి...విరాళం ఇచ్చి..!

### గుడి నిర్మాణ భూమి పూజలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, డిసెంబర్ 08,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ లో నూతనంగా నిర్మించ తలపెట్టిన శ్రీ నాగేంద్ర స్వామి నూతన దేవాలయ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో ఆదివారం స్థానిక





ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) పాల్గొన్నారు. గుడి నిర్మాణం కోసం డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, ప్రముఖ మిల్లర్ గుడిపాటి నవీన్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డిలు అందజేసే లక్ష 16 వేల రూపాయల విరాళాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా గుడి నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన ఉండాలని, మనిషిలో విజ్ఞానం క్రమశిక్షణ మానవతా సమతా పెరిగేందుకు ఆధ్యాత్మిక చింతన ఎంతో దోహదపడుతుందన్నారు. దేవాలయానికి విరాళం అందజేసిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిర ఏర్పాటు అభినందనీయం

### బిగ్ బాస్ కంటెస్టెంట్ అరియాన గ్లోరీ

### ఘనంగా కర్నాటి విద్యాసాగర్ జన్మదిన వేడుకలు

మునుగోడు డిసెంబర్ 8,(ప్రజా జ్యోతి)
పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం





అభినందనీయంవంని సినీనటి, బిగ్ బాస్ కంటెస్టెంట్ అరియాన గ్లోరీ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కెవిఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి విద్యాసాగర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆరియాన మాట్లాడుతూ ఈ ప్రపంచంలో అన్నిటికంటే ఆరోగ్యమే విలువైనదని దానిని కాపాడుకోవాలన్నారు.ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు మునుగోడు ప్రాంత ప్రజలకు మంచి చేయాలని ముందుకు వచ్చిన మునుగోడు నియోజకవర్గం బడుగు, బలహీన వర్గాల నాయకుడు కెవిఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి విద్యాసాగర్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా క్యాంపులో ఆమె వైద్య పరీక్షలు చేయించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ ఫౌండేషన్ చైర్మన్ బొడ్డు నాగరాజ్ గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ, కెవిఎస్ ఫౌండేషన్ సభ్యులు బొమ్మరబోయిన రాజు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాధగోని నరేందర్ గౌడ్,కొంపల్లి వెంకన్న,ముప్పవరం ప్రవీణ్ ,బొంతరగోనీ వెంకటేష్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దృష్టికి తీసుకెళ్లిన ఉప్పల రమేష్

రాజాపేట, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)
జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తెలిపారు. ఆదివారం యాదగిరిగుట్టలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏడాది విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాజపేట మండల జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టులందరికీ యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ప్రత్యేక గర్భాలయ దర్శనం కల్పించాలని కోరగా వెంటనే జిల్లాలోని జర్నలిస్టులందరికీ గర్భాలయ దర్శనం కల్పించేలా ఈవో ద్వారా ఉత్తర్వులు జారీ చేయించనున్నట్లు బీర్ల ఐలయ్య చెప్పారు. జర్నలిస్టులందరికీ ప్లాట్లు ఇందిరమ్మ ఇండ్లు, నిర్మాణాలు చేపట్టాలని కోరగా త్వరలోనే అట్టి కార్యాచరణ చేపట్టనున్నట్లు ఆయన హామీ ఇచ్చారు. తన గౌరవ వేతనం నుండి జర్నలిస్టులకు గౌరవంగా భృతి ఇవ్వనున్నట్లు, బీబీనగర్ టోల్గేట్ వద్ద వాహనాలకు అనుమతించేలా కృషిచేనున్నట్లు హామీ ఇచ్చారు. జర్నలిస్టులందరికీ కార్పొరేట్ వైద్యం రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు రవాణా కల్పించేందుకు అసెంబ్లీలోముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కరోనా సమయంలో జర్నలిస్టులను ఆదుకొని, జర్నలిస్టుల సమస్యలను దృష్టికి తీసుకెళ్లిన వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన బీర్ల ఐలయ్యకు పాల్గొన్న జర్నలిస్టులందరూ చప్పట్లతో



అభినందనలు తెలుపుతూ కృతజ్ఞతలు చెప్పారు.

# రాజపేట మండలంలోని సమస్యలన్నీ పరిష్కరిస్తానన్న బీర్లకు సన్మానం.

రాజపేట డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)
తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన 10 సంవత్సరాల కాలంలో జరగని



అభివృద్ధి కేవలం ఒక సంవత్సరంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో జరగడంతోపాటు రాజపేట మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు చెబుతూ ఆదివారం రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పాలన పూర్తి ఏడాది గడిచిన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో బీర్ల ఐలయ్య మాట్లాడుతూ రాజపేట మండలంకు పాలెం గండి ద్వారా గొలుసు కట్టు చెరువులను రెండు నెలల్లో పూర్తి చేయనున్నట్లు, బీజీల నిర్మాణాలు, బీటీ రోడ్ల నిర్మాణాలు త్వరలోనే చేపట్టనున్నట్లు మండలంలోని అన్ని శాశ్వత సమస్యల పరిష్కారాలు చేపట్టనున్నట్లు హామీ ఇవ్వడంతో ప్రజల పక్షాన కృతజ్ఞతలు చెబుతూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో బొందుగుల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాల్దే శ్రీకాంత్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, మాలోతు విటల్ నాయక్, రేగు సిద్దులు, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం కాంగ్రెస్ నాయకులు ఇంజ నరేష్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్,యువజన విభాగం మండల శాఖ అధ్యక్షులు బల్ల మహేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు గౌటె లక్ష్మణ్, మాజీ సర్పంచి అంకతి బాలయ్య, ఎస్టీ సెల్ జిల్లా విభాగమ అధ్యక్షులు రాంజీ నాయక్, నర్సిటట్టి కనకయ్య, మేడిశెట్టి సురేష్, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొద్దుల నగేష్, నాగపురి భాస్కర్ తదితరులు ఉన్నారు.

# కబ్జా నుండి మాణిక్యేశ్వరి మాత ఆశ్రమాన్ని కాపాడండి

### పోలీసులకు ఫిర్యాదు చేసిన సెంట్రల్ కమిటీ మెంబర్లు భక్తులు.

నల్లగొండ డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)
మాణిక్యేశ్వరి మాత ఆశ్రమం పీఠాధిపతినట్టు రణదేవ్ మహారాజ్ అనే వ్యక్తి బలవంతంగా హైదరాబాదు నుండి బౌన్సులర్లను , స్థానిక నాయకులను కొంతమంది వ్యక్తులను తీసుకువచ్చి పట్టణంలోని గంధం వారి గూడెంలో నున్న మాణిక్యేశ్వరి మాత ఆశ్రమంలో గత 30 సంవత్సరాలుగా పనిచేస్తూ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న గంగాధరాచారి అనే వ్యక్తిని బయటకు వెళ్లగొట్టి దౌర్జన్యంగా ఆశ్రమాన్ని కబ్జా చేశాడని మాణిక్యేశ్వరి మాత సెంట్రల్ కమిటీ మెంబర్ జగ్జీవన్ రెడ్డి ఆరోపించారు ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ..ఆశ్రమానికి పీఠాధిపతి ఉండదని మాతా మాణిక్యేశ్వరి మాత మాత్రమే పీఠాధిపతి అని తెలిపారు. కానీ రణ దేవ్ మహారాజ్ తనకు తానే పీఠాధిపతినని ప్రకటించుకొని ఆశ్రమాన్ని కబ్జా చేశారని తెలిపారు.
పీఠాధిపతినని అనే పేరుతో 15 ఎకరాలు కలిగిన ఆలయ భూములను కారు చౌకగా అమ్మేవేయాలని ప్రయత్నిస్తున్నారు.కాగా ఆశ్రమానికి పీఠాధిపతిని కర్ణాటకలో ఉన్న సెంట్రల్ కమిటీ నియమిస్తుందని సెంట్రల్ కమిటీ నియమించిన వారి అధికారికంగా పీఠాధిపతిగా వ్యవహరిస్తారని ఆయన తెలిపారు .తాము ఆశ్రమానికి విడిపించాలని స్థానిక డిఎస్పీకి ఫిర్యాదు చేయగా వారు విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఇంకా మాణిక్యేశ్వరి మాత భక్తులు వివిధ హోదాలలో ఉన్న ప్రతినిధులు,నారాయణపేట ఆశ్రమం శివరాం రెడ్డి మరియు భక్తులు షాపూర్ ఆశ్రమం జ్ఞానేశ్వర్ మరియు భక్తులు మధ్వార్ ఆశ్రమం రాజులయ్య యాదయ్య మరియు భక్తులు కోయిలకొండ ఆశ్రమం వెంకట్ రాములు వీరన్న వెంకటరెడ్డి నరేందర్ మరియు భక్తులు మహబూబ్నగర్ ఆశ్రమం గౌరాయదాస్ బీరప్ప లక్ష్మప్ప మరియు భక్తులు చౌటుప్పల్ ఆశ్రమం శాంతన్న మరియు భక్తులు




హైదరాబాద్ ఆశ్రమం శంకరన్న జగజీవన్ రెడ్డి శ్రీశైలం ఆశ్రమం జగజీవన్ రెడ్డి రామకృష్ణ నాగిరెడ్డి మరియు ఆశ్రమం భక్తులు అనేక ఆశ్రమాల భక్తులు,గోటూరు వెంకటేష్ ఆంజనేయులు భీమన్న రాజు మరియు భక్తులు,సప్పెట్ల హనుమంతు మరియు భక్తులు విఠలాపూర్ శేఖర్ అన్న మరియు భక్తులు అనేక ఆశ్రమాల భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ను మర్యాదపూర్వకంగా కురుమ సంఘం నాయకులు .

రాజాపేట, డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)
రాజపేట మండల కురుమ సంఘం నాయకులు ప్రభుత్వ విప్, ఆలేరు అసెంబ్లీ ఎమ్మెల్యే బీరుల అయిలయ్య రేగు సిద్దులు ఆద్వర్యం మర్యాద పూర్వకంగా కలిసి మండల కేంద్రము లో కమిటీ హాల్ మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి

సోమవారం, 09 డిసెంబర్ 2024

## యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీగా పేరాలనరేష్:

తిరుమలగిరి డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):
తుంగతుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీగా నాగారం మండలం ఈటూరు గ్రామానికి చెందిన పేరాల నరేష్



ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ,ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో నరేష్ ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నరేష్ తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ తో పాటు భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో తనను తుంగతుర్తి అసెంబ్లీ సెక్రటరీగా ఎన్నుకున్నందుకు ఆయన యూత్ కాంగ్రెస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు తాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు తుంగతుర్తి నియోజకవర్గం లో మందుల సామే ల్ బువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందేలా తాను ప్రచారం చేస్తానని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తన వంతుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ బలపరిచిన అభ్యర్థులకు గెలుపు కోసం కృషి చేస్తానని అన్నారు.

## అడ్డగూడూర్ మండలం బిజెపి అజింపేట్ గ్రామ బూత్ కమిటీ ఎన్నిక

అడ్డగూడూరు డిసెంబర్ 8( ప్రజా జ్యోతి)
అడ్డగూడూర్ మండల బిజెపి ఎన్నికల ఇంచార్జి మేడబోయిన



యాదగిరి, అసెంబ్లీ కొకన్వీనర్ కూరాకుల వెంకటేశ్వర్లు మండలపార్టీ అధ్యక్షులు ననుబోతు సైదులు గార్ల సమక్షంలో అజింపేట గ్రామ బూత్ కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది
అధ్యక్షులు గా నిమ్మల ఈశ్వరయ్య, కార్యదర్శిగా కన్నెబోయిన లింగస్వామి, బిఎల్ఎ లింగాల మల్లేష్, లాభార్ధి ప్రముఖ్ కన్నెబోయిన రఘు, సోషల్ మీడియా ప్రముఖ్ కన్నెబోయిన నరేష్, ఎన్నికైనారు. మండల ప్రధాన కార్యదర్శి లింగాల నర్సింహా, మండల సభ్యత్వ ప్రముఖ్ దేశబోయిన నాగరాజు పోగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతనగా ఎన్నుకోబడిన నాయకులు మాట్లాడుతూ జిల్లా నాయకులకు మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ పార్టీ బలోపేతానికి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వచ్చే ఎన్నికల్లో బిజెపి పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.

## చరిత్ర సృష్టించిన నితీశ్ రెడ్డి

అయిదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా అడిలైడ్ వేదికగా జరిగిన రెండో టెస్టులో ఆస్ట్రేలియా చేతిలో భారత్ 10 వికెట్ల తేడాతో ఘోర పరాజయం చవిచూసింది. అన్ని విభాగాల్లో విఫలమై సిరీస్‌లో ఆధిక్యాన్ని 1–1తో సమం చేసుకుంది. 19 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన ఆసీస్ 3.2 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా ఛేదన పూర్తిచేసింది. నాథన్ మెక్‌స్వీనీ(10 నాటౌట్), ఉస్మాన్ ఖవాజా(9 నాటౌట్) జట్టును విజయతీరాలకు చేర్చారు.
అంతకుముందు 128/5 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన భారత్ రెండో ఇన్నింగ్స్‌లో 36.5 ఓవర్లలో 175 పరుగులకు కుప్పకూలింది. నితీశ్ కుమార్ రెడ్డి(42బీ 47 బంతుల్లో, 6 ఫోర్లు, 1 సిక్సర్) టాప్ స్కోరర్. ఆస్ట్రేలియా బౌలర్లలో ప్యాట్ కమిన్స్(5/57) అయిదు వికెట్లు, స్కాట్ బొలాండ్(3/51) మూడు, మిచెల్ స్టార్క్(2/60) రెండు వికెట్లు తీశారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 180 పరుగులు చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లోనూ నితీశ్ రెడ్డి (42బీ 54 బంతుల్లో, 3 ఫోర్లు, 3 సిక్సర్లు)నే టాప్ స్కోర్. ఆసీస్ 337 పరుగులు సాధించింది.

## సంతు ఎలక్ట్రానిక్ మొబైల్ ఫర్నీచర్ షాప్ ను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

కొండమల్లేపల్లి, డిసెంబర్ 8, ( ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సంతు ఎలక్ట్రానిక్ మొబైల్ ఫర్నీచర్



షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై,సంతు ఎలక్ట్రానిక్ మొబైల్ ఫర్నీచర్ షాప్ ను పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించి, షాప్ యజమాని సంతుకి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ వేణు రెడ్డి,దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,మండల ఎంపీపీ దూధిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్,మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, బద్య నాయక్,మాజి వైస్ ఎంపీపీ కాసార్ల వేంకటేశ్వర్లు, మాజి జడ్పీటిసి సలహాదారుడు యుగంధర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, సీనియర్



నాయకులు యుగంధర్ రెడ్డి, బొడ్డుపల్లి సైదులు, సుధాకర్,మాజీ సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,మాజి ఎంపీపీలు సర్వయ్య యాదవ్,బిక్కు నాయక్, గోవింద్ యాదవ్, ఉప సర్పంచ్ గంధం సురేష్,వాస్కుల బక్కలయ్య,యువ నాయకులు బాబు రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి ఎమ్మెల్యేను కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు :

తిరుమలగిరి డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి):
యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో వివిధ హోదాల్లో గెలిచిన అభ్యర్థులు



అది వారం నాడు మర్యాదపూర్వకంగా పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శాసనసభ్యులు మందులు సామెల్ ను కలిశారు ఈ సందర్భంగా వారు గెలిచిన అభ్యర్థులను గౌరవంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్సొజు నరేష్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమీలాల్ మున్సిపల్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పేరాల



వీరేష్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ మండల యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా కుమార్ మరియు గూడా నాగరాజు నియోజకవర్గ ఉపాధ్యక్షులు బాకీ సజన్ కుమార్ నియోజకవర్గం సెక్రటరీ పేరాల నరేష్...మండల ఉపాధ్యక్షులు కందుకూరు విష్ణు మరియు యలమ్లా యాకన్నా యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## కొత్త లేబర్ కోడ్‌లు కార్మికుల మెడకు ఉరితాళ్ల లా మారాయి : సిపిఐ జిల్లా నాయకులు యాకుబ్

గరిడేపల్లి,డిసెంబర్ 08(ప్రజా జ్యోతి):
కొత్త లేబర్ కోడ్‌లు కార్మికుల మెడకు ఉరితాళ్లల మారాయని సిపిఐ జిల్లా నాయకులు యాకుబ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయిని గూడెం గ్రామంలో కోలా నాగమణి అధ్యక్షతన జరిగిన మధ్యాహ్న భోజన ఏజెన్సీ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం చేయవలసిన సమయం ఆసన్నమైందని ఈనెల 16,17 నా కలెక్టరేట్ కార్యాలయం ముందు తమ సమస్యల పరిష్కారం కోసం వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను సవరిస్తానని 2015లో మోడీనే స్వయంగా ప్రకటించాడు. కార్మికులు ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను,వేతనాల కోడ్,సామాజిక భద్రత కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్, భద్రత-ఆరోగ్యం-పని పరిస్థితుల సంబంధిత కోడ్ అని నాలుగు కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం హరిస్తున్నదని మందబలంతో,ప్రతిపక్ష పార్టీలను పార్లమెంట్ నుంచి బహిష్కరించి



ఎటువంటి చర్చ లేకుండా వాటిని ఆమోదింప చేసుకుంది. పారిశ్రామిక సంబంధాల కోడ్ కార్మిక హక్కులను కాల రాస్తుంది. ఈ కోడ్ రావడానికి ముందు కార్మికుల డిమాండ్లపై సమ్మె నోటీసు ఇవ్వడానికి 14 రోజుల వ్యవధి సరిపోయేది. ఇప్పుడు దాన్ని 60 రోజులకు పెంచారు. మధ్యాహ్నం భోజన కార్మికులకు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ నెరవేర్చి వంట సామాగ్రి డ్రెస్ కోడ్ ఇచ్చి మాట నిలబెట్టుకోవాలని అన్నారు. లేబర్ కోడ్ వల్ల కార్మికులు బానిసలుగా మారే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, బానోతు విజయ,సురబమ్మ, నాగలక్ష్మి,జ్యోతి,కోల నాగమణి,ఎడవెల్లి పద్మ,లక్ష్మి తది తరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
సోమవారం, 09 డిసెంబర్ 2024

# అడిలైడ్ టెస్టులో భారత్ ఘోర ఓటమి

**10 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు**

**5 మ్యాచ్‌ల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో 1-1తో ఇరు జట్లు సమం**

బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్–ఆస్ట్రేలియా మధ్య అడిలైడ్ వేదికగా మొదలైన రెండవ టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా ఘోరంగా ఓడిపోయింది. రెండవ ఇన్నింగ్స్‌లో భారత్ 175 పరుగులకే ఆలౌట్ అయింది. ఓవర్ నైట్ స్కోరు 128/5 వద్ద మూడవ రోజు ఆరంభమైంది. కేవలం మరో 47 పరుగులు మాత్రమే జోడించి భారత్ ఆలౌట్ అయింది. కేవలం 18 పరుగుల ఆధిక్యం మాత్రమే లభించింది. దీంతో ఆతిథ్య జట్టు ఆస్ట్రేలియా విజయ లక్ష్యం కేవలం 19 పరుగులుగా ఉంది. ఈ సునాయాస లక్ష్యాన్ని ఆస్ట్రేలియా ఓపెనర్లు మెక్‌స్వీని 10, ఉస్మాన్ ఖవాజా 9 ఛేదించారు. దీంతో 10 వికెట్ల తేడాతో ఆతిథ్య జట్టు ఘన విజయం




సాధించింది. రెండవ ఇన్నింగ్స్‌లో కూడా 42 పరుగులతో నితీశ్ కుమార్ రెడ్డి టాప్ స్కోరర్‌గా నిలిచాడు. మిగతా బ్యాటర్లలో జైస్వాల్ 24, కేఎల్ రాహుల్ 7, శుభ్‌మాన్ గిల్ 28, విరాట్ కోహ్లీ 11, రిషబ్ పంత్ 28, రోహిత్ శర్మ 6, రవిచంద్రన్ అశ్విన్ 7, హర్షిత్ రానా 0, జస్ప్రీత్ బుమ్రా 2 (నాటౌట్), సిరాజ్ 7 చొప్పున పరుగులు చేశారు. ఆసీస్ బౌలర్లలో కెప్టెన్ ప్యాట్స్ కమ్మిన్స్ అత్యధికంగా 5 వికెట్లు తీశాడు. బోలాండ్ 3, మిచెల్ స్టార్క్ 2 వికెట్లు తీశారు. కాగా మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 180 పరుగులకు ఆలౌట్ అవ్వగా.. 337 పరుగులు సాధించిన ఆసీస్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 157 రన్స్ ఆధిక్యం లభించింది. ఇక రెండవ ఇన్నింగ్స్‌లో



ఇండియా 175 పరుగులకే ఆలౌట్ కావడంతో ఆస్ట్రేలియా విజయం లక్ష్యం అతి స్వల్పంగా ఉంది.

కాగా 5 మ్యాచ్‌ల బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో 1–1తో ఇరు జట్లు సమంగా నిలిచాయి.

స్కోర్‌బోర్డు

ఇండియా తొలి ఇన్నింగ్స్ : 180ఆలౌట్

ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 332ఆలౌట్

ఇండియా రెండో ఇన్నింగ్స్: జైస్వాల్ (సి)క్యారీ (బి)బోలండ్ 24, కెఎల్ రాహుల్ (సి)క్యారీ (బి)కమిన్స్ 7, గిల్ (బి)స్టార్క్ 28, కోహ్లి (సి)క్యారీ (బి)బోలండ్ 11, పంత్ (సి)స్మిత్ (బి)స్టార్క్ 28, రోహిత్ (బి)కమిన్స్ 6, నితీశ్‌కుమార్ రెడ్డి (సి)స్వీనే (బి)కమిన్స్ 42, అశ్విన్ (సి)క్యారీ (బి)కమిన్స్ 7, హర్షిత్ రాణా (సి)ఖవాజా (బి)కమిన్స్ 0, బుమ్రా (నాటౌట్) 2, సిరాజ్ (సి)హెడ్ (బి)బోలండ్ 7, అదనం 13. (36.5ఓవర్లలో ఆలౌట్) 175పరుగులు.

వికెట్ల పతనం: 1/12, 2/42, 3/66, 4/86, 5/105, 6/128, 7/148, 8/153, 9/166, 10/175 బౌలింగ్: స్టార్క్ 14–1–60–2, కమిన్స్ 14–0–57–5, బోలండ్ 8.5–0–51–3.

ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్: స్వీనే(నాటౌట్) 10, ఖవాజా (నాటౌట్) 9. (3.2ఓవర్లలో) 19పరుగులు. బౌలింగ్: బుమ్రా 1–0–2–0, సిరాజ్ 1.2–0–9–0, నితీశ్‌కుమార్ 1–0–8–0.

# అభివృద్ధి చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం

## కందుకూరి లక్ష్మయ్యకాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రెస్ కన్వీనర్

తిరుమలగిరి డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి)

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఒక సంవత్సరం అయి అంగరంగ వైభవంగా సంబరాలు జరుపుకుంటుంటే కళ్ళ మంటతో బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేయడం మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ తుంగతుర్తి నియోజకవర్గం ప్రెస్ కన్వీనర్ కందుకూరు లక్ష్మయ్యఆదివారం ఒక ప్రకటన లో తెలియజేశారు.తెలంగాణ తల్లి విగ్రహం పై అనవసర రాద్ధాంతం తగదని, 10 సంవత్సరాలు పరిపాలించి, తెలంగాణ ను దోచుకుని తిన్న బిఆర్ఎస్ నాయకులు, తెలంగాణ పరిపాలనా కేంద్రం సెక్రెటేరియట్ లో కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన తెలంగాణను ప్రతిబింబించేటట్టు తల్లి విగ్రహాన్ని ప్రతిష్టిస్తుంటే, ఓర్వలేక పోతున్నారని విమర్శించారు. 10 సంవత్సరాలలో బి.ఆర్.ఎస్ చేయలేనిది ఒక్క సంవత్సరంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు.రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అధికారంలోకి వచ్చి సంవత్సరంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించాం అని,ఇక రెండవ సంవత్సరంలో అభివృద్ధి లో వేగం పెంచుతామని ధీమా వ్యక్తం చేశారు.అధికారం కోల్పోవడంతో బి.ఆర్.ఎస్ నాయకులు దిక్కు తోచని స్థితిలో ఏమి మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని,లా అండ్ ఆర్డర్ దెబ్బతినేలా రెచ్చగొట్టే విధంగా బి.ఆర్.ఎస్. నాయకులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.నాడు బెడ్ రూంతలుపులు బద్దలు కొట్టి, కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి రేవంత్ రెడ్డి ని అరెస్టు చేయలేదా అని ప్రశ్నించారు.బిఆర్ఎస్ నాయకులు ద్వంద్వ వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు. ఎమ్మెల్యేలు హరీష్ రావు, కెటిఆర్ ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, వారి ఆటలు సాగనీయం అని హెచ్చరించారు.ప్రతిసారి అనవసరంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని విమర్శించడం మానుకోవాలని చెప్పారు.మూసీ నది పునరుజ్జీవం పై విమర్శలు మానుకోవాలని, లేక పోతే నల్లగొండ జిల్లా ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు..ఏడాది అభివృద్ధిపై చర్చకు సిద్ధమా అంటే తోకముడిచిన బి.ఆర్.ఎస్.నాయకులు,పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలకు మంచి చేయాలన్న ఆలోచన రాలేదని అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారని, 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో చేయలేని పనులను సంవత్సరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది అని, ఇంకా రెట్టింపు వేగంతో మరికొన్ని అభివృద్ధి పనులు రాష్ట్రంలో త్వరలోనే ప్రారంభిస్తుంది అని అన్నారు. అసలైన తెలంగాణ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరిస్తున్న సమయంలో విమర్శలు చేయడం తగదని, ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహంపై రాద్ధాంతం మానుకోవాలి అని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం భేషజాలకు పోకుండా ప్రతిపక్ష నాయకుడు కె.సి.ఆర్ ను తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కు సగౌరవంగా ఆహ్వానించి గౌరవించిందని, ఆ గౌరవం నిలుపుకుని విగ్రహావిష్కరణ కు హాజరు కావాలని సూచించారు. లేక పోతే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని అన్నారు. సంవత్సరం పాలనపై బిఆర్ఎస్ నాయకులు సిద్ధమా అని సవాల్ విసిరారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో వేగంగా ముందుకు వెళుతుందని వివరించారు.



అధికారం కోల్పోవడంతో బిఆర్ఎస్ నాయకులు ప్రతి చిన్న విషయాన్ని పెద్దగా చేస్తూ అవాకులు, చవాకులు పేలుతూ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దెబ్బతినేలా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మంత్రి హోదాలో పనిచేసిన హరీష్ రావు సంవత్సర పాలనపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడడం హాస్యాస్పదం అని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరింత హుందాగా వ్యవహరించాలని కోరారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ సద్వినియోగం చేసుకొని ప్రజలకు మెరుగైన పాలన అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుందని అన్నారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజలకు కట్టుబడి బాధ్యతగా వ్యవహరించాలని, ప్రభుత్వానికి మంచి చెడు సూచనలు చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని, విమర్శించడం కాంగ్రెస్ పార్టీని విమర్శించడం బిఆర్ఎస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. పోలీసు రాజ్యం నడుస్తుంది అంటున్న టిఆర్ఎస్ నాయకులు నాడు ప్రభుత్వంలో ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెడ్ రూమ్ తలుపులు పగలగొట్టి అరెస్టు చేయలేదా అని, అలాంటివారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించేది అని మండిపడ్డారు. ఇకనైనా మాట్లాడే ముందు జాగ్రత్తగా మాట్లాడాలని, ప్రభుత్వాన్ని విమర్శించడం మానుకొని ప్రధాన ప్రతిపక్షంగా మరింత హుందాగా, బాధ్యతగా మెలగాలని, తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కోరారు

# బంగ్లాదేశ్ చేతిలో భారత్ ఘోర పరాజయం!

## రెండు సార్లు విజేతగా నిలిచిన బంగ్లాదేశ్

దుబాయ్ వేదికగా జరిగిన అండర్–19 ఆసియా కప్ ఫైనల్‌లో భారత్‌పై బంగ్లాదేశ్ ఘన విజయం సాధించింది. ఆల్‌రౌండ్ షోతో సత్తాచాటి డిఫెండింగ్ ఛాంపియన్ బంగ్లాదేశ్ తమ టైటిల్‌ను నిలబెట్టుకుంది. మరోవైపు యూత్ క్రికెట్ ఆసియా మెగాటోర్నీ ఫైనల్‌లో ప్రత్యర్థి చేతిలో భారత్ ఓటమిపాలవ్వడం ఇదే తొలిసారి. బ్యాటర్ల వైఫ్యలంలో 59 పరుగుల తేడాతో ఘోర పరాజయాన్ని చవిచూసింది.

మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 49.1 ఓవర్లలో 198 పరుగులకు ఆలౌటైంది. రిజాన్ హొస్సేన్ (47బీ 65 బంతుల్లో, 3 ఫోర్లు) టాప్ స్కోరర్. మహ్మద్ షిహాబ్ జేమ్స్ (40బీ 67 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్), ఫరీద్ హసన్ ఫైసల్ (39బీ 49 బంతుల్లో, 3 ఫోర్లు) పరుగులు చేశారు. యుధజిత్ గుహా (2/29), చేతన్ శర్మ (2/42), హార్దిక్ రాజ్ (2/41) తలో మూడు వికెట్లు తీశారు. కిరణ్ (1/19), కార్తికేయ (1/37), ఆయుష్ (1/9) తతో వికెట్ తీశారు.అనంతరం ఛేదనకు దిగిన యువ భారత్ 35.2 ఓవర్లలో 139 పరుగులకే కుప్పకూలింది. కెప్టెన్ మహ్మద్ అమాన్ (26బీ 65 బంతుల్లో, 1 ఫోర్) టాప్ స్కోరర్. అజిజుల్ హకీమ్ (3/8), ఇక్బాల్ హొస్సేన్ (3/24) చెరో మూడు వికెట్లు, ఫహద్ (2/34) రెండు వికెట్లు పడగొట్టారు. రిజాన్ హొస్సేన్ (1/14), మారుఫ్ మ్రిధా (1/36) తలో వికెట్ తీశారు. ఛేదన ఆది నుంచే భారత్ క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయింది. ఓపెనర్ ఆయుష్ (1బీ 8 బంతుల్లో) ఒక్క పరుగుకే వెనుదిరిగాడు.మరో ఓపెనర్, సంచలన కుర్రాడు వైభవ్ సూర్యవంశీ (9బీ 7 బంతుల్లో, 2 ఫోర్లు) నిరాశపరిచాడు. అయితే సిద్ధార్థ్ (20బీ 35 బంతుల్లో, 3 ఫోర్లు), కార్తికేయ (21బీ 43 బంతుల్లో, 2 ఫోర్లు), అమాన్ కాసేపు నిలకడగా ఆడటంతో 73/3తో భారత్ తిరిగి పోటీలోకి వచ్చింది. కానీ బంగ్లా బౌలర్లు తిరిగి పుంజుకోవడంతో 73 స్కోరుకే సగం వికెట్లు కోల్పోయింది. ఆఖర్లో హార్దిక్ రాజ్ (24బీ 21 బంతుల్లో, 3 ఫోర్లు), చేతన్ శర్మ (10బీ 12 బంతుల్లో, 1 ఫోర్) స్వల్ప పోరాటం ఓటమి అంతరాన్ని తగ్గించింది.1989 నుంచి జరుగుతున్న అండర్–19 వరల్డ్ కప్‌లో యువ భారత్ ఎనిమది సార్లు ఛాంపియన్‌గా నిలిచింది. 1989, 2003, 2012, 2013/14, 2016, 2018, 2019, 2021లో టైటిల్ నెగ్గింది. మూడు సార్లు ఫైనల్‌కు వెళ్లిన బంగ్లాదేశ్ రెండు సార్లు విజేతగా నిలిచింది. పాకిస్థాన్, అఫ్గానిస్థాన్ ఒక్కోసారి ఆసియా కప్‌ను అందుకుంది.

